www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 23 అక్టోబర్ 2023 5 తూర్పుగోదావరి

కలెక్టర్ విజయదశమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ప్రజలకు ఓ ప్రకటనలో విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 23 సోమవారం సెలవు దినంగా ప్రకటించినందున ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో, డివిజన్, మండల, గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించ వలసిన జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

జగనన్న సురక్ష.. అంగన్‌వాడీలకు శిక్ష..

- శిబిరంలో పౌష్టికాహార స్టాల్స్ ఏర్పాటు
- సొంత డబ్బులతోనే పౌష్టికాహారం తయారీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షగా మారింది. ఈ శిబిరాల వద్ద స్టాళ్లను ఏర్పాటు చేసి పౌష్టికాహారంతో కూడిన పదార్థాలను ప్రదర్శించాలన్నది ఉన్నతాధికారుల ఆదేశాలు. జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని సందర్శించేందుకు వచ్చిన వారందరికీ అంగన్‌వాడీలు తయారు చేసిన వంటల రుచి చూపించడంతోపాటు వాటిలోని పౌష్టికాహారం గురించి వివరించే బాధ్యత వారిదే. అయితే తయారీకి ఎటువంటి బడ్జెట్‌ను కేటాయించలేదు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు సొంత ఖర్చులతో సామలు, కొర్రలు, కూరగాయలు, ఇతర వస్తువులను కొనుగోలు చేసి వాటితో పౌష్టికాహార పదార్థాలను తయారు చేసి స్టాళ్ల వద్దకు తీసుకు వస్తున్నారు. దీనివల్ల తమపై భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన 20 రోజులుగా అధికారుల వేధింపులు తాళలేక అంగన్‌వాడీలు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో 7 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1536 మెయిన్, 26 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు మొత్తం 1562 కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల పరిధిలో ప్రస్తుతం ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోంది. ఈ శిబిరాల వద్ద హెల్ప్‌డెస్క్, రోగుల పేర్ల రిజిస్ట్రేషన్, మందుల పంపిణీ, వైద్య పరీక్షలు, ఆరోగ్యమిత్ర, కంటి వైద్య నిపుణులు, నలుగురు వైద్యుల గదులు.. ఇలా పలు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. రోగులకు సహాయం అందించే బాధ్యతను ఆశ కార్యకర్తలకు, స్టాళ్లను ఏర్పాటు చేసి పోషక పదార్థాలను ప్రదర్శించే బాధ్యతను అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉన్నతాధికారులు అప్పగించారు.

అయితే, పౌష్టికాహారం తయారు చేసేందుకు ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వలేదు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలే సొంత డబ్బులతో తమ వద్ద లేని పోషక పదార్థాలను మార్కెట్‌లో కొనుగోలు చేసుకుని వాటిని వండి శిబిరాల వద్ద ప్రదర్శిస్తున్నారు. ఒక్కో శిబిరానికి రూ.7వేల నుంచి రూ.10వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు వారు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు అప్పు చేసి పెడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల నుంచి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు సురక్ష శిబిరాల వద్ద స్టాళ్ల నిర్వహణతో మరింత అవస్థలు పడుతున్నట్లు వాపోతున్నారు. ఈ విషయాన్ని బయటకు చెప్పుకోలేక, అధికారులకు బిల్లులు అడగలేక సతమతమవుతున్నారు. ఉన్నతాధికారులు ఒత్తిడి చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తమ డబ్బులతో సరుకులు కొనుగోలు చేసి పౌష్టికాహారం తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. మండలాల్లో ఎక్కడ సురక్ష శిబిరాలు జరిగినా సంబంధిత మండలాల ఆశా వర్కర్లు అక్కడకు రావాలని అధికారులు చెబుతున్నారు. ఒక్కో కార్యకర్త రూ.100 వరకు చార్జీలు చెల్లించి శిబిరాల వద్దకు చేరుకుంటున్నారు. వీరికి రవాణా ఖర్చులను ఇవ్వడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అంగన్‌వాడీల ఇబ్బందులపై దృష్టి సారించి పౌష్టికాహార తయారీకి బడ్జెట్, ప్రయాణ ఖర్చులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఆహార పదార్థాల తయారీకి బడ్జెట్ కేటాయించాలి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించి, అక్కడికి వచ్చే వారికి రుచి చూపించాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారు. ఇది సరైందికాదు. ఫేస్ రీడింగ్ తదితర యాప్‌ల నిర్వహణతో ఇప్పటికే అంగన్‌వాడీలు ఒత్తిడికి గురవుతున్నారు. తాజా నిర్ణయంతో ఆర్థిక భారం తాళలేక అప్పులు చేయాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలి.

-కెఎం.బేబిరాణి, కార్యదర్శి, అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, తూర్పు గోదావరి జిల్లా.

నేడు టిడిపి, జనసేన పార్టీ నేతల భేటీ

- హాజరు కానున్న లోకేష్, పవన్ కళ్యాణ్
- ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన కందుల, ఆదిరెడ్డి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

టిడిపి, జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశం నేడు చారిత్రక రాజమహేంద్రవరం వేదికగా జరగనుంది. నగరంలోని హోటల్ మంజీరాలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమన్వయ కమిటీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సమావేశానికి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోపాటు ఇరు పార్టీలకు చెందిన సమన్వయ కమిటీ సభ్యులు హాజరు కానున్నారు. స్కిల్ స్కామ్ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును పరామర్శించిన పవన్ కళ్యాణ్ రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడిగా పోటీ చేయనున్నాయని ఇదే రాజమహేంద్రవరం నుంచి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీలు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకున్నాయి. రెండు పార్టీల మధ్య పొత్తు పొడిచిన తూర్పు గోదావరి నుంచి రాబోయే ఎన్నికల్లో పోటీ, సీట్ల కేటాయింపు, అధికార వైసిపిని ఏవిధంగా ఎదుర్కొనాలనే అంశాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశాన్ని కూడా రాజమహేంద్రవరంలోనే ప్రారంభించనున్నారు. రెండు పార్టీల మధ్య సమన్వయం చేసుకుని ఉమ్మడి అజెండాతో కలిసి వెళ్లేందుకు రేపటి సమావేశం తొలి అడుగు పడనుంది. నేడు జరిగే ఇరుపార్టీల సమన్వయ కమిటీ సమావేశంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. అయితే పార్టీ అధినేతల రాక నేపథ్యంలో ఘనస్వాగతం పలికేందుకు జనసేన, టిడిపి శ్రేణులు సన్నద్ధం అయ్యాయి. మరోవైపు చంద్రబాబును మరో సారి పవన్ కళ్యాణ్ ములాఖత్ ద్వారా కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. దసరా సెలవు దినం మంగళవారానికి వాయిదా వేయటంతో సోమవారం యథావిధిగా సెంట్రల్ జైలు కార్యకలాపాలు జరగనున్నాయి. కీలక సమావేశం జరుగుతున్న నేపథ్యంలో చంద్రబాబును కలిసి చర్చించే అవకాశాలున్నాయని సమాచారం. ఇదిలావుంటే టిడిపి, జనసేన పార్టీ సమన్వయ కమిటీ సమావేశానికి వేదిక అయిన మంజీర కన్వెన్షన్ సెంటర్‌ను జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, ఇతర నాయకులు ఆదివారం పరిశీలించారు. వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లపై ఇరు పార్టీల నేతలు చర్చించారు.

చంద్రబాబుకు అండగా ఉందాం : వాసు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జగన్ ప్రభుత్వం కుట్ర పూరితంగా కేసులు పెట్టిన చంద్రబాబుకు అండగా నిలుద్దామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు పిలుపునిచ్చారు. స్థానిక 29వ డివిజన్‌లో టిడిపి సానుభూతి పరులు తామాడ సౌజన్య రాజకుమారితోపాటు 50 మంది మహిళలు, యువకులు టిడిపిలో ఆదివారం చేరారు. వారికి ఆదిరెడ్డి శ్రీనివాస్ టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ నిరంకుశ పాలన నచ్చక, చంద్రబాబుకు జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని, పార్టీలో చేరిన వారందరికీ అభినందనలు తెలిపారు. ఏ తప్పు చేయని చంద్రబాబుని అరెస్టు చేసి జైలులో పెట్టారని అన్నారు. ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే ఆయనపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ, జగన్‌రెడ్డి గల్లంతవుతారని అన్నారు.

జనసేన కార్యకర్తకు బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలకుడు ఆనంతరపు ప్రతాప్‌కు బీమా చెక్కును నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర ఆదివారం అందించారు. ఇటీవల ప్రమాదానికి గురైన ప్రతాప్ కాలుకి గాయమైంది. జనసైనికుల యోగక్షేమాల కొరకు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వం బీమా పథం కింద రూ.50 వేలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కార్యకర్తల యోగక్షేమాలను చూసే నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని, మా కష్టాన్ని చూసి అండగా నిలిచిన జనసేన పార్టీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మణిరత్నం, ఉపాధ్యక్షులు గవిని దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి అల్లాడ త్రిలోక్ కుమార్, మల్లవరం గ్రామ అధ్యక్షులు జి.వి.నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు లేన్లుగా విశాఖ - రాజమహేంద్రవరం హైవే

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

త్వరలోనే విశాఖపట్టణం - రాజమహేంద్రవరం జాతీయ రహదారి 6 లేన్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఎంపి మార్గాని భరత్ రామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో కేంద్ర కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి తాను రాసిన విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రధానంగా అనకాపల్లి-అన్నవరం- దివాన్ చెరువు జాతీయ రహదారి -16ను ఆరు లేన్లుగా అభివృద్ధి చేయాలన్న తన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి వెంటనే స్పందించడమే కాకుండా అందుకు తగ్గట్టు నిర్ణయాలు, ఆదేశాలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2000 సంవత్సరంలో నాలుగు లైన్ల హైవేగా ఉండగా..ప్రస్తుతం పెరుగుతున్న జనాభా, వాహన తాకిడితో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని గడ్కరికి వివరించినట్లు తెలిపారు. తన విజ్ఞప్తికి వెంటనే సానుకూలంగా స్పందించి, కార్యాచరణకు ఆదేశాలు జారీ చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అవగాహన సదస్సులో రోటరీ క్లబ్ ప్రతినిధులు

శుభ్రతతోనే వ్యాధుల దూరం

ప్రజశక్తి - నిడదవోలు

పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే వ్యాధులు దూరమవుతాయని రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో స్థానిక నర్సింగ్ కాలేజ్ విద్యార్థులతో కలసి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ చేతులను ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్ర పరచుకోవాలన్నారు. గృహాల చెంత మురుగు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడడంతో పాటు చెత్త చేదారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్ అధికంగా వాడటం వల్ల కలిగే రేడియేషన్ వల్ల దుష్ఫలితాలు గురించి వివరించారు. వివిధ కాలుష్యాల దుష్ఫలితాలు, నివారణ చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ పోల దాసు శ్రీనివాసు, రోటరీ డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ చైర్ గోపిరెడ్డి శ్రీనివాసు, గాజుల రంగారావు, గొన్నాబత్తుల రామారావు, రోటరీ సెక్రటరీ గుంటుపల్లి శివకుమార్, పొన్నా సుబ్రహ్మణ్యం, కాళ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఎస్‌లకు ఆదర్శం శంకరన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజల ఐఎఎస్. అధికారిగా పిలువబడిన ఎస్ఆర్.శంకరన్ ఐఎఎస్ అధికారులకు ఆదర్శనీయమని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ అన్నారు. ఎస్ఆర్.శంకరన్ 89వ జయంతి సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన చిత్రపటానికి ఆదివాసీ మహాసభ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ 1986లో శంకరన్ సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమానికి సంబంధించిన జిఒలను పుస్తకంగా ముద్రించారని తెలిపారు. వీటిలో ఇప్పటికీ ఉపయోగపడే 22 జిఒలు ఉన్నాయన్నారు. ఎపి సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్నప్పుడే ఐటిడిఎలను నెలకొల్పారని గుర్తు చేశారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్లను ప్రవేశపెట్టారని, వెట్టిచాకిరి నిర్మూలన చట్టం, 1976 రూపొందించడంలో కీలకపాత్ర వహించారని తెలిపారు 2023 అక్టోబర్ 22న శంకరన్ 89వ జయంతి నుంచి జనవరి 3న జైపాల్ సింగ్ ముండా జయంతి వరకు ఆదివాసీ హక్కుల ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించాలని, పోలవరం ముంపులోని 373 గ్రామాలను 41.15 కాంటూర్ పరిగణించాలని ఆదివాసీ మహాసభ ప్రచురించిన కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ సలహాదారు ఎవి.సత్యనారాయణ, జి.చిన్నారావు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ

23న శ్రీ గంగా ఎమర్జెన్సీ ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అత్యవసర సమయాల్లో ఆదుకునే మన నేస్తం శ్రీ గంగా ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ (జెమ్స్) ప్రారంభిస్తున్నట్లు ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ పిల్లాడి ఎస్‌విటిఆర్‌కె.పరమహంస చెప్పారు. తన కుమారుడు డాక్టర్ పిల్లాడి వివేకానంద చైతన్య, కోడలు ఎస్.కమల సారధ్యంలో ఈ ఆసుపత్రి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా దానవాయిపేట 2వ వీధిలోని ఆసుపత్రి ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పరమహంస మాట్లాడారు. సోమవారం మధ్యాహ్నం 3.33 గంటలకు ఆసుపత్రి ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. నగరంలోని ప్రముఖ వైద్యులు హాజరవుతారని వివరించారు. డాక్టర్ పిల్లాడి వివేకానంద చైతన్య మాట్లాడుతూ ఇకపై హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ వెళ్ళనవసరం లేకుండా తమ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య చికిత్సలు తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్,కమల, ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ బి.స్పందన, డాక్టర్ బోడా రవికిరణ్, డాక్టర్ పిఆర్ఎస్.తులసి, తదితరులు పాల్గొన్నారు.

మండలి చైర్మన్ మోషేన్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - కడియం

ఆహ్వానపత్రికను అందిస్తున్న గిరజాల దంపతులు

ఎపి మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును కడియంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, ది ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ ఛైర్‌పర్సన్ గిరజాల రామకృష్ణ తులసి దంపతులు ఆహ్వానించారు. భీమవరంలోని ఆయన స్వగృహంలో ఆదివారం కలిసి కడియం హైస్కూల్ మైదానంలో తన తండ్రి పేరున ఏర్పాటు చేసిన గిరజాల కృష్ణారావు కళావేదిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యత సేవా సంస్థ గత 15 సంవత్సరాలుగా ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించినట్లు బాబు తెలిపారు.

చంద్రబాబు క్షేమం కోరుతూ అన్నదానం

అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - గోకవరం

చంద్రబాబు క్షేమం కోరుతూ అన్నదానం చేశారు. మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఇడుదుల అర్జునరావు ఆధ్వర్యంలో ఐ పోలవరంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలూరి బోసుబాబు, పోసిన ప్రసాద్, నలమహారాజు, మండిగ గంగాధర్, సేనాపతి త్రిమూర్తులు, మరిసే అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర సన్నాహక సమావేశం

ప్రజాశక్తి - పెరవలి

ఈ నెల 26వ తేదీన ప్రారంభం అయ్యే బస్సు యాత్ర సన్నాహక సమావేశంలో జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పొట్టి రాంబాబు పాల్గొన్నారు.ఏలూరులో జరిగిన ఈ సమావేశంలో ఎంపి నందిగాం సురేష్, ఎంఎల్‌సి ఇజ్రాయిల్, వైసిపి నాయకులు మేడితోక అరుణ్ కుమార్, జూపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో తాను పాల్గొని బస్సుయాత్రకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు రాంబాబు తెలిపారు. తనతోపాటు, పెరవలి మండల ఎస్‌సి సెల్ నాయకులు బీర రాజు, మానుకొండ చంద్రబాబు, గుర్రాల జోత్స్న, అంబటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్‌ఐ, పిఎఫ్ వర్తింప చేయాలి

-గ్యాస్ డెలివరీ బాయ్స్, వర్కర్స్ యూనియన్ మహాసభ డిమాండ్

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

గ్యాస్ డెలివరీ బాయ్స్ అండ్ వర్కర్స్‌కు ఇఎస్‌ఐ, పిఎఫ్ వర్తింప చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుందరబాబు, బి.రాజులోవ డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా గ్యాస్ డెలివరీ బాయ్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం కొవ్వూరులో జరిగింది. ఈ మహాసభకు యూనియన్ నాయకులు ఎస్‌కె ఉస్మాన్, వి.దుర్గారావు మహమ్మద్ రసూల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పతాకాన్ని యూనియన్ సీనియర్ నాయకులు ఎర్ర శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందరబాబు, రాజులోవ మాట్లాడుతూ గ్యాస్ డెలివరీ బాయ్స్‌గా పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. అనేక సంవత్సరాలుగా కార్మికులుగా పనిచేస్తున్న ఇఎస్‌ఐ, పిఎఫ్ అమలు చేయకుండా యాజమాన్యాలు వెట్టిచాకిరి చేస్తున్నాయని అన్నారు. చట్టబద్ధంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి ఇఎస్‌ఐ, పిఎఫ్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పనిలో ఉండగా ప్రమాదం జరిగితే యజమాని బాధ్యత తీసుకొని వైద్యం చేయించాలని, రిటైర్ అయిన కార్మికులకు గ్రాడ్యుటి ఇవ్వాలన్నారు. యూనియన్ నాయకులు గంటి కృష్ణ, కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ నూతన తూర్పుగోదావరి జిల్లాలో 47 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయని, సుమారుగా 800 మందికిపైగా కార్మికులు పని చేస్తున్నారని, వీరికి కార్మిక చట్టాలు అమలయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

మహసభలో మాట్లాడుతున్న యూనియన్ నాయకుడు

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

తూర్పుగోదావరి జిల్లా గ్యాస్ డెలివరీ బాయ్స్ మరియు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎం.సుందరబాబు, జిల్లా అధ్యక్షులుగా వి.దుర్గారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంటి కృష్ణ, కోశాధికారిగా నసూర్ ఉల్లా ఖాన్, ఉపాధ్యక్షులుగా గుమ్మాపు దానియేలు, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె.ఉస్మాన్, కమిటీ సభ్యులుగా షేక్.హబీబుల్లా షరీఫ్, ఎర్ర శ్రీనుతోపాటు మొత్తం 11 మందితో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.

కార్టూ'నిజం'



'సాయి'లో రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి జిల్లాల్లో తొలిసారి రాజమహేంద్రవరంలోని సాయి హాస్పటల్స్‌లో రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జరీలను ప్రారంభించినట్లు సాయి హాస్పటల్స్ అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, కీళ్ల మార్పిడి సర్గరీల నిపుణుడు డాక్టర్ కురుకూరి విజయ్ కుమార్ చెప్పారు. స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోబోటిక్ సర్జరీలు చేయించుకోవాలంటే ప్రస్తుతం హైదరాబాద్, బెంగళూరు వంటి మహానగరాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఇక నుంచి అలాంటి అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన సర్జరీలను గోదావరి జిల్లాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో సాయి హాస్పిటల్స్‌లో అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. సాధారణ మోకాలు మార్పిడి సర్జరీ కన్నా రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జరీ వల్ల పేషంట్లకు కొన్ని అదనపు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అందువల్లే రోబోటిక్ సర్జరీ చేయించుకోవటం మంచిదని సూచిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు తాము చేస్తున్న సంప్రదాయ విధానంలోని మోకాలు మార్పిడి సర్జరీతో పోలిస్తే, రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జరీ తప్పనిసరిగా మంచి ఫలితాలిస్తుందని తెలిపారు. సాధారణ మోకాలు మార్పిడి సర్జరీలో కన్నా సర్జరీలోని కోత చాలా చిన్నదిగా ఉంటుందని, నొప్పి కూడా చాలా తక్కువ ఉంటుందన్నారు. అన్నింటికీ మించి సర్జరీని అత్యంత ఖచ్చితత్వంతో చేయగలుగుతామన్నారు. రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జరీ అంటే రోబో మాత్రమే చేస్తుందన్న అపోహలు ఉన్నాయని, రోబోటిక్ సర్జరీ అయినా సరే తానే సర్జరీ చేస్తానని, ఆ సర్జరీలో రోబోను ఉపయోగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జరీని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించారు. ప్రత్యేకంగా రోబోను తీసుకొచ్చి, హేండ్స్ ఆన్ కార్యక్రమంలో భాగంగా ఆర్థోపెడిక్ సర్జన్లకు వర్క్ షాపు నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌కుమార్

రైతుల ఆత్మీయ కలయిక

సమావేశంలో మాట్లాడుతున్న నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు పోలరాజు

ప్రజాశక్తి - కడియం

సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో కడియం, వేమగిరి, కడియపుసావరం గ్రామాలకు చెందిన నర్సరీ రైతులతో ఆదివారం సమావేశం జరిగింది .ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సమస్యలను, ఇబ్బందులను, వ్యాపార కార్యకలాపాల విషయాలను అసోసియేషన్ దృష్టికి తీసుకువచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, రైతుల అభివృద్ధికి అసోసియేషన్ కృషి చేస్తుందని, అన్నివిధాలా అందుబాటులో ఉంటామని తెలిపారు. అలాగే ఇటీవల అసోసియేషన్ తరపున చేపట్టిన సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులను వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పెనుమాక బుల్లికొండయ్య, డైరెక్టర్లు రావిపాటి రామకృష్ణ, తాడాల నాగేశ్వరరావు, గాజుల రత్తయ్య, కొండేపూడి నాగు, రైతులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ సభ్యుల నియామకంపై హర్షం

ప్రజాశక్తి - నిడదవోలు

సభ్యులను అభినందిస్తున్న క్లబ్ సభ్యులు

నిడదవోలు మండలం సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యులుగా గూడూరి వెంకటరమణ (ఎన్‌టీవీ), ముప్పిడి రవితేజ (సాక్షి)లను నియమిస్తూ ఇటీవల జిల్లా కలెక్టర్ కె.మాధవీలత ఆదేశాలు జారీ చేయడంతో ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు యూనియన్ సభ్యులు అభినందించారు. నిడదవోలు టౌన్‌హాల్ నందు నందు జరిగిన కార్యవర్గ సమావేశంలో వెంకటరమణ, రవితేజలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పట్టపగలు ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎండీ జావిద్, కార్యదర్శి దొడ్డిగర్ల ప్రకాష్, సహాయ కార్యదర్శి షరీఫ్, కోశాధికారి సజ్జల గంగాధర్, గౌరవ సలహాదారులు గరగ త్రినాథ్, సభ్యులు కె.దుర్గారావు, కె.వసంతరాజు, ఎల్లే రాజు, రాజశేఖర్, అనుపోజు శశంకర్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

26న చాగల్లు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - చాగల్లు

మండల సర్వసభ్య సమావేశం ఈనెల 26న ఎంపిపి మట్ట వీరాస్వామి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బొలిశెట్టి రాంప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు 26వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశంలో డివిజన్ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని, కావున ఎంపిటిసి, జడ్‌పిటిసి సభ్యులతోపాటు, సర్పంచులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నేరాలు ఘోరాలు

అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న ఇల్లు

రావూరుపాడులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండల పరిధిలోని రావూరుపాడు గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. గ్రామానికి చెందిన పోలిశెట్టి కృష్ణ, రమేష్ తండ్రి కొడుకులు. ఇద్దరూ కౌలు వ్యవసాయం చేసుకుంటూ కూరగాయలు పండిస్తారు. అయితే ఆదివారం ఇద్దరు కుటుంబాలకు చెందిన వారు ఇంట్లో లేని సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.11 లక్షల నగదు, 11 కాసుల బంగారంతోపాటు, ఇంట్లోని ఫ్రిజ్, టీవీలు, ఇతర సామగ్రి మంటల్లో కాలిపోయాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగివుంటుందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని అందుకున్న కొవ్వూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుజేశారు. రెవెన్యూ సిబ్బంది సంఘటన ప్రాంతాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.

పేకాట శిబిరం పై దాడి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ బివై. కిరణ్ కుమార్ ఆదివారం తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,560 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మద్యానికి బానిసై తరచు భార్యను వేధిస్తున్న భర్త పై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలం లోని లొల్ల గ్రామానికి చెందిన మాచిరెడ్డి మంగకు శ్రీనివాస్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారికి కూడా వివాహమైంది. ఇటీవల కాలంలో భర్త శ్రీనివాస్ మద్యానికి బానిసై రోజు భార్య మంగను వేధిస్తున్నాడు. భర్త పెట్టే వేధింపులు తట్టుకోలేక ఆదివారం పోలీసులు ఫిర్యాదు చేసింది ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చి ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం చిన్న పాలపర్రు గ్రామానికి చెందిన పెద్దింటి పాండు ఈనెల 21న వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి కుటుంబ సభ్యులతో వచ్చారు. స్వామివారి దర్శనం అనంతరం పాండు కనపడకపోవడంతో పరిసర ప్రాంతాలు బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాకలేదు. దీంతో అతని కుమారుడు పెద్దింటి స్వామి ఆదివార స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసాడు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

విగ్రహాలకు అవమానం : ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

స్థానిక 31వ వార్డు రామాలయంలో గల విగ్రహాలను అవమానించిన ఆరుగురు నిందితులను ఎట్టకేలకు ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. వెలుగుల ధనలక్ష్మి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆరుగురిని అరెస్ట్ చేశారు. స్థానిక గణపతి నగరానికి చెందిన తాడి కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా అదే ప్రాంతానికి చెందిన ఆరుగురు వ్యక్తులు కోట శివశంకర్, ఒబిలి శెట్టి త్రినాథ్, గుదే దుర్గా సాయి కృష్ణ, కొల్లాటి రాజు, కొయ్యన ప్రేమ్ కుమార్ వీరందరూ కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వారు రామాలయం వద్దకు వచ్చి అక్కడ ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం మీద మరియు గుడి చుట్టుపక్కల పేడ కలిపిన నీళ్లు చల్లి గుడి పరిసరాలను పాడు చేశారు. ఈ విషయం అడిగిన వారిపై దుర్భాషలాడారు. ఈ సంఘటనపై వెలుగుల ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో నిందితులు ఆరుగురి మీద ఆదివారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మంటలకు కాలిపోతున్న పచ్చని చెట్టు

మోడులుగా మారుతున్న పచ్చని చెట్లు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ బైపాస్ రోడ్డ చెంతనే చెత్తాచెదారాలు వేస్తూ వాటికి నిప్పు పెడుతుండడంతో ఆ మంటలకు పచ్చని చెట్లు కాలి మోడులుగా మారుతున్నాయి. ప్రతి ఏడాది కాలుష్య నివారణకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మొక్కలు నాటుతూ వాటి సంరక్షణకు చర్యలు చేపడుతున్నప్పటికీ పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి అవుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇదే సంఘటన మండపేట నుండి ఆలమూరు వెళ్లే ప్రధాన రహదారి చెంతనే జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెట్ల సంరక్షణకు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

అనుమతులు రెసిడెన్షియల్ - నిర్మాణం కమర్షియల్

దర్జాగా కబ్జాలు - అంతులేని అవినీతి

ప్రజాశక్తి-కడియం

ప్రధాన రోడ్లకు సమీపాన, గ్రామ ప్రధాన కూడళ్లలో నూతనగహ నిర్మాణాలు చేపట్టేవారు పలు అక్రమాలకు పాల్పడుతున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నిర్మాణాలకు అనుమతులు పొందిన కొందరు, గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం కమర్షియల్ నిర్మాణాలు నిర్మిస్తూ నిబంధనలు అతిక్రమిస్తున్నారు. మొదటి అంతస్తు యథావిధిగా నిబంధనల ప్రకారం నివాసగృహాలు నిర్మించుకుంటున్నారు. పలుచోట్ల ప్రభుత్వ జాగాలను ఆక్రమించి, తమకు ఉన్న సొంత స్థలాలతో కలిపి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తున్నారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జాగా కనిపిస్తే పాగా వేసేస్తున్నారు కొందరు అక్రమార్కులు. పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ మరియు కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ వెన్నుదన్నుగా నిలవడంతో కబ్జాదారులు పెట్రేగిపోతున్నారు. కడియం బొబ్బిలి బ్రిడ్జి సెంటర్ నుంచి బుర్రిలంక వెళ్లే రోడ్డులో పిల్ల కాలువ గట్టు వరకూ ఆక్రమణలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. తాజాగా ఇదే రోడ్డు సమీపాన తనకు గల కడియపులంక పంచాయతీ పరిధి సర్వే నెంబరు 213లో నూతన గృహ నిర్మాణానికి (జి ం1) అనుమతులు పొంది, వ్యాపార సముదాయం నిర్మించి, సొంతంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు ఒక ఆసామి. అంతేకాకుండా తన సొంత స్థలంతో బాటుగా ప్రభుత్వ జాగా రోడ్డు మార్జిన్ కబ్జా చేసి నిర్మాణం పూర్తి చేశారు. ఇదే రోడ్డులో గతంలో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయి. ఈ రోడ్డు సుమారు 194 లింకుల నుండి 154 లింకుల వరకు వెడల్పు ఉంటుందని, రోడ్డుకు ఇరువైపులా సొంత స్థలాల కలవారు కొందరు ఇప్పటికే అధిక శాతం ఆక్రమించేశారని, ఆక్రమణలు నేటికీ కొనసాగుతున్నాయని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల నుంచి అభ్యంతరాలు వచ్చినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లకు రెండువైపులా మార్జిన్ల రూపంలో ఉన్న రూ.లక్షల విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమణదారుల చెర నుంచి విడిపించాలని అలాగే కొత్త నిర్మాణాలకు రాజకీయాలకు పలుకుబడికి కాసులకు తలొగ్గకుండా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని ప్రజలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

ఇంటికి బదులుగా షాపులు నిర్మించిన దృశ్యం

ఒకేషనల్ కళాశాలకు భవనమేదీ..

800 మంది విద్యార్థులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా కేంద్రంలో ఉన్న ఏకైక ఒకేషనల్ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా నలుమూలల నుంచి వస్తున్న సుమారు 800 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతుండగా సమస్యల నడుమ సాగుతున్నారు.

పదో తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్‌లో సంప్రదాయ కోర్సులే కాకుండా అనేకరకాల వొకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో ఎమ్ఎల్‌టి, ఫిజియోథెరపిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ వంటి కోర్సులే కాకుండా కోర్సు పూర్తవగానే కచ్చితంగా ఉపాధి కల్పించే కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్, ప్రి స్కూల్ టీచర్ ట్రెయినింగ్, టూరిజం ట్రావెల్ టెక్నిక్స్ వంటి పలు కోర్సులు దీనిలో భాగంగా అందిస్తున్నారు. కాకినాడ పిఆర్ (పిఠాపురం రాజా) ఒకేషనల్ జూనియర్ కళాశాల 2008 సెప్టెంబర్ 25 నుంచి ప్రారంభమైంది. అప్పటి నుంచి కాకినాడ బాలాజీ సెంటర్ లో ఉన్న ఒక పాత భవనంలో కొనసాగింది. ఆ పాత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఈ ఏడాది జనవరిలో దాన్ని కూల్చారు. దీంతో సాధారణ కోర్సులు గల భవనంలో ఒక పూట మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4 గంటల వరకూ మాత్రమే తరగతులు నడుపుతున్నారు. దీంతో విద్యార్థుల చదువుల కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక్కడ ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, మెకానికల్, సివిల్ కోర్సులు, నాన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆఫీస్ అసిస్టెంట్ షిప్ (ఒఎసి), కాస్ట్యూమ్స్ డిజైనింగ్, అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ కోర్సులు, పారా మెడికల్ విభాగంలో ఎంపిహెచ్ డబ్ల్యూ, ఎంఎల్ టి కోర్సులు ఉన్నాయి. దీర్ఘకాలిక ఒకేషనల్ కోర్స్ అంటే రెండు సంవత్సరాల కాలవ్యవధిలో పదవ తరగతి పూర్తయినవారు ఈ కోర్సులకు అర్హులు.

సాంప్రదాయిక ఇంటర్మీడియట్‌లో ఉన్నట్లే ఇందులో కూడా అయిదు సబ్జెక్టులు ఉంటాయి. ఒకేషనల్‌లో జనరల్ ఇంగ్లీష్, జనరల్ ఫౌండేషన్ అంశాలు, మూడు సబ్జెక్టులకు సంబందించిన అంశాలు ఉంటాయి. నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం థియరీ 50 శాతం, ప్రాక్టికల్స్ 50 శాతం ఉంటాయి. ఈ నేపథ్యంలో ఒక పూట మాత్రమే క్లాసులు జరుగుతుండడంతో ప్రాక్టికల్స్ సక్రమంగా జరగడం లేదని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన ప్రభుత్వం స్పందించి సొంత భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నూతన భవనం నిర్మించాలి

కళాశాల నూతన భవనం లేకపోవడంతో ఒక పూట మాత్రమే క్లాసులు జరుగుతున్నాయి. ప్రాక్టికల్స్ కోసం చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలను పరిష్కరించాలి.

- ఎ.లావణ్య లక్ష్మి, ఈఈటీ, సెకండ్ ఇయర్

విద్యారంగాన్ని పరిరక్షించాలి

రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి అధికారులోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేస్తున్నారు. ఒకేషనల్ జూనియర్ కళాశాల భవనం లేక ఇక్కడి విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు. జిల్లా అధికారులు, పాలకులు స్పందించాలి.

-ఎం.సూరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్లు అందజేసిన దృశ్యం

వృద్ధులను ఆదుకుందాం : డాక్టర్ చప్పిడి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని, వృద్ధాప్యంలో వారిని వృద్ధుల ఆశ్రమంలో చేర్చకుండా ఇంటి వద్ద ఉంచుకోవాలని టిడిపి రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వహక కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు అలై కిరణకుమార్ అధ్యక్షతన కాకినాడ రూరల్ తూరంగి గ్రామం, సూర్య నగర్ జనావళి వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వారికి స్నాక్స్, పళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథి క్లబ్స్ వైస్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు

రేపు మన పరిస్థితి కూడా..

ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఎక్కువగా ఆశ్రమాల్లో చేర్చడం వల్ల రేపు మన పరిస్థితి కూడా అలాగే ఉంటుందని అన్నారు. క్లబ్ వైస్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ తండ్రి మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పెంకే గోవిందరాజు, వనుం ఉపేంద్రనాథ్, సుందరి, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ కె.సతీష్, ఊడుమూడి మాజీ సర్పంచ్ వివివి.సత్యనారాయణ, దుర్గాప్రసాద్, మాధురి, సబితా రెడ్డి పాల్గొన్నారు.

In The Court Of The Hon'ble 6th Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 759/2020

Between:
Canara Bank (Previously Syndicate Bank, Dairy Farm Centre Branch, Kakinada, Rep. by its Senior Branch Manager. ***...Plaintiff***

AND

Singarapu Sujatha ***...Defendant***

TO: Singarapu Sujatha, W/o. Mohan Kumar, Aged 40 Yrs, Business, D.No. 16-23-43/2, Behind Water Tank, Sambamurthy Nagar, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.06-11-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వేగుళ్ళ వెంకట రమణ మూర్తి
అడ్వకేట్స్, గాంధీనగర్, కాకినాడ.
సెల్: 98660 33899

నర్సులను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఇతర ఆసుపత్రుల్లో కోవిడ్ సేవలందించిన నర్సులను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని అమలాపురం నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ ఇంచార్జ్ వీధి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ జిఎన్ఎం గా పూర్తి చేసి అర్హత ఉన్న ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్న వైద్య శాఖ అధికారులు అనర్హులుగానే ప్రకటిస్తున్నారని అన్నారు. ఇతర ఆసుపత్రిలో కోవిడ్ సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా రోగులకు సేవలందించారని, వారికి అనుభవం పత్రం ఇచ్చారని గుర్తి చేశారు. కోవిడ్ సమయంలో వికాస ద్వారా అవుట్సోర్సింగ్ లో పనిచేసేవారిని ఎంపిక చేయడం మంచి పద్ధతే కాని, ఇతర ఆసుపత్రుల్లో కోవిడ్ సేవలందించిన నర్సులను కూడా ఉద్యోగాల్లో ఎంపిక చేయాలని జిల్లా వైద్య శాఖ ఎఒ ను కలిసివినపత్రం అందజేశామన్నారు.

పండగ సందడి

- ఆశాజనకంగా కొబ్బరి, అరటి ధరలు
- ఎగువ రాష్ట్రాల్లో పెరిగిన డిమాండ్
- దసరా రాకతో రైతులకు ఊరట
- ఉమ్మడి జిల్లా నుంచి జోరందుకున్న ఎగుమతులు

అరటిపండ్ల గెలలు విక్రయిస్తున్న దృశ్యం

సందడిగా కొబ్బరికాయల మార్కెట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అరటి, కొబ్బరి మార్కెట్లలో పండుగ సందడి నెలకొంది. దసరా నేపథ్యంలో ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులకు ఊరట లభించింది. ఉభయ గోదావరి జిల్లాల్లో అరటి టన్ను రూ.10,000 నుంచి రూ.13000 చొప్పున ఎగుమతులు జరుగుతున్నాయి. వినాయక చవితి పండు అనంతరం టన్ను రూ.700లకు పడిపోయిన విషయం విధితమే. ప్రస్తుతం దసరా నేపథ్యంలో ధరలు పెరగటంతో రైతులు పంట దిగుబడులను మార్కెట్లకు తరలిస్తున్నారు. అదేవిధంగా కొబ్బరి బోండాలు వెయ్యి కాయలు గత వారంలో కాయ సైజు ఆధారంగా రూ.6,000 నుంచి రూ. 7,500 వరకూ కొనుగోలు జరిగాయి. ప్రస్తుతం రూ.9000 నుంచి రూ.9500 చొప్పున కొనుగోళ్లు ఊపందుకున్నాయి. అదేవిధంగా గండేరా కాయలు రూ.12,000 నుంచి సైజు ఆధారంగా రూ.13000 చొప్పున కొనుగోలు జరుగుతున్నాయి. కురిడీ కాయలు రూ.9,500 నుంచి రూ.10,000, ఈ రకంలో గండేరా కాయలు రూ.11,500 నుంచి రూ.12,000 చొప్పున కొనుగోలు జరుగుతున్నాయి. పై రకాలన్నింటిలోనూ గత వారంతో పోల్చితే రూ.2000 ధర పెరిగిందని రైతులు చెబుతున్నారు. లోకల్ మార్కెట్‌తోపాటు మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, హైదరాబాద్, నిజామాబాద్, ముంబయి, రాయపూర్ తదితర ప్రాంతాలకు అరటి, కొబ్బరి ఎగుమతులు జరుగుతున్నాయి.

తూర్పు, కోనసీమ జిల్లాల్లో విస్తారంగా సాగు

కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా అరటి సాగు జరుగుతోంది.

అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాలతో అరటి సాగు అధికంగా జరుగుతోంది. వీటితో ఈ రెండు జిల్లాల్లో మరో 8 మండలాల్లో అక్కడక్కడా అరటి సాగు జరుగుతోంది. అధికారుల గణాంకాల ప్రకారం రెండు జిల్లాల్లో సుమారు 45,000 ఎకరాల్లో అరటి తోటలు సాగవుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులు 25 వేల మంది, వ్యాపారులు మరో 3 వేల మంది అరటిపంటపై ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లాలో 1.30 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. మరో 20 వేల ఎకరాలకు సరిపడా చెట్లు ఇళ్ల వద్ద, పొలాల గట్ల వెంబడి, కాలువ గట్లపైన వేలాది చెట్ల ద్వారా కొబ్బరి సాగవుతోంది. ప్రతియేటా జిల్లాలో 105 కోట్ల కొబ్బరి కాయల దిగుబడి వస్తుందని అంచనా ఎలా తెలుస్తోంది జిల్లా నుంచి తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలకు కొబ్బరిని ఎక్కువగా ఎగుమతి చేస్తుంటారు. కొబ్బరి సాగుపై ఆధార పడి ప్రత్యక్షంగా, పరోక్షంగా జిల్లాలో సుమారు 40 వేల మంది ఉపాధి పొందుతున్నారు.

రోజూ 200 లారీల ఎగుమతి

జిల్లాలోని రావులపాలెం, పెరవలి నుంచి అరటి, అంబాజి మార్కెట్ నుంచి కొబ్బరి కాయల దిగుబడులు రోజూ 200 లారీలు ఎగుమతి జరుగుతున్నాయి. సాధారణంగా 100 నుంచి 150 లారీలలో అరి, కొబ్బరి దిగుబడులు ఎగుమతులు జరుగుతుంటాయి.తాజాగా పండుగ సీజన్‌లో డిమాండ్ నెలకొనడంతో రైతులకు కొంత ఊరట లభించింది. పండుగలు మినహా మిగిలిన రోజుల్లో ఇబ్బందులు తప్పడంలేదని రైతులు వాపోతున్నారు. ప్రతి కూల పరిస్థితుల్లోనూ అరటి నిల్వ చేసుకునే సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. కొబ్బరి ఉత్పత్తులు కొనుగోలుకు ఏర్పాటు చేసిన నాఫెడ్ కేంద్రాలపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ పెంచి, రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అరటి ధరలు పెరగటంతో స్వల్పంగా ఊరట

అరటి ధరలు స్వల్పంగా పెరగటంతో కొంత ఊరట లభించింది. 2 ఎకరాలు సాగుచేస్తున్నాను. వారం రోజులుగా టన్ను రూ.10,000 నుంచి రూ.13,000 చొప్పున కొనుగోలు జరుగుతున్నాయి. సాధారణ రోజుల్లో రూ.7000 మించడంలేదు. అరటి సాగుకు ఏటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నాయి. గత పదేళ్లతో పోల్చితే ఎరువుల ధరలు 10 రెట్లు పెరిగాయి. పంట దిగుబడుల ధరలు ఆస్థాయిలో పెరగటం లేదు. పండుగలు మినహా మిగిలిన రోజుల్లో ధరలు ఉండటంలేదు. ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలి.

-కె.సత్యనారాయణ, ఉండ్రాజవరం మండలం

కొబ్బరి ధరలు స్వల్పంగా పెరిగాయి

ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని కొబ్బరి సాగు చేస్తున్నాను. గండేరా రకం కాయలు రూ.12,000 నుంచి రూ.12,500 చొప్పున అంబాజీపేట మార్కెట్‌లో కొనుగోలు జరుగుతోంది. వారం రోజులుగా ఈ ధర ఉంది. సాధారణ రోజులలో రూ.10,000 మించడం లేదు. ఏడాదిలో పండుగలకు మాత్రమే డిమాండ్ ఉంటుంది. ఇతర రోజుల్లో తక్కువ ధరలకు విక్రయించక తప్పటం లేదు. కొన్ని సార్లు వేసవిలో సైతం బోండాలకు ధరలు ఉండటం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాఫెడ్ కేంద్రాలపై పర్యవేక్షణ పెంచాలి.

-వి. వెంకటేశ్వరరావు అంబాజీపేట కొబ్బరి రైతు

వెంకన్న సన్నిధిలో సినీ నటుడు నాగినీడు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆదివారం ప్రముఖ సినీ నటుడు, నంది అవార్డు గ్రహీత వెల్లంకి నాగినీడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని అందజేశారు.

సినీ నటుడు నాగినీడుకు చిత్రపటం అందజేస్తున్న అర్చకులు

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్సు అయిన పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటి, రామారావుపేట, గాయత్రి అపార్టుమెంట్సు, ఫ్లాటు నెం. బి3రు, డోరు నెం. 10-7-38/బి3రు కాపురస్తులు పిల్లారిశెట్టి (లేటు) నాగభూషణరావు గారి కుమారుడు 1) పిల్లారిశెట్టి చంద్రమోహన్ వీరి భార్య శ్రీమతి 2) పిల్లారిశెట్టి అనిల గార్లు యిరువురు నాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.., నా క్లయింట్సు ఆస్తి తాలూకు అనగా పిరట్ల భానుమూర్తి గారు వగైరాలు తరపున స్పెషల్ పవర్ హోల్డర్ గారైన బాదం సుందరరావు గారి వల్ల వద్ద నుండి కొనుగోలు చేసి, కాకినాడ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన నెం.1015/1993 (ది.26-02-1993వ సం॥రం తేదీ)రు మరియు 6554/1993 (ది.04-12-1993 వ సం॥రం తేదీ) ల్లు గల క్రయ దస్తావేజు లను జిరాక్సు నిమిత్తం ది.06-10-2023 వ తేదీన ఒరిజినల్సును తీసుకుని మాక్లయింటు రామారావుపేట, సుబ్బయ్య హోటల్ దగ్గరలో గల జిరాక్సు షాపుకు వెళ్ళుత్తుండగా సదరు ఒరిజినలు మార్గమధ్యంలో పడిపోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు అని మా క్లయింట్సు తెలియజేసినారు. కావున ఎవరికైనా సదరు దస్తావేజులు దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

పిల్లి శేషరావు, అడ్వకేట్,
కాకినాడ. సెల్: 99491 47926

మహారాజశ్రీ కాకినాడ 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
ఓ.ఎస్.నెం. 122/2022

బిట్వీన్:
మూలె కుచెలుడు అండ్ అదర్స్ ...వాదులు

అండ్

బొక్క వెంకట కృష్ణారావు అండ్ అదర్స్ ...ప్రతివాదులు

2వ ప్రతివాది: మార్ని దొరబాబు, తండ్రి: సూరన్న చౌదరి, వయస్సు 49 సం॥లు, వ్యాపారము, ప్లాట్ నెం. 14, శాంతి నగర్, తోట సుబ్బారావు స్ట్రీట్, కాకినాడ.

సదరు పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీహాజరు నిమిత్తం **ది.16-11-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.వి.కృష్ణప్రకాష్
వాది తరుపు అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98481 62554

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు రాజాం
I.A. 279/2022 O.S. 68/2016.

Between:
1. Kothuri Lakshmi Kantam(died)
2. Medavarapu Gopala Krishna Murty S/o Late Satyanarayana Murty, aged 50 years, Hindu, Private Employee, residing at Mandapeta Village and Mandal, East Godavari District.
3. Kothuri Veera Venkata Satyanarayana Murty s/o Late Venkata Subba Rao, aged 45 years, residing at Anaparthi Village and Mandal of East Godavari District.
4. Attili Sheshu Kumari w/o Venkata Sivarao Sarma, aged 49 years, residing at Anaparthi Village and Mandal of East Godavari District.

......Petitioners/Plaintiffs.

And:
1. Gudapudi Subhadramma(died).
2. Gudapudi Veera Venkata Satya Siva Prasad s/o Late Sabasiva Rao, aged 40 years, Hindu, Cultivation, residing at Panasam Village, G.Sidadam Mandal, Srikakulam District.
3. Kallepalli Satyavani @ Jyothi w/o Nageswara Rao, aged 37 years, Hindu, house wife, residing in Cement Factory Quartors at Chillakallu Village, Jaggayyapeta Mandal, Krishna District.
4. Gudapudi Rama Joga Rao s/o Late Gopala Krishna Murty, aged 65 years, Hindu, Rtd. Employee, residing at G.Agraharam, Cheepurupalli Village and Mandal, Viziangaram District.
5. Gudapudi Lakshmi Suryakantam w/o Late Suryanarayana Murty, aged 60 years, Hindu, house wife, residing in Kapileswaram Road, near Ravichettu, Mandapeta Village and Mandal, East Godavari District.
6. Kothuri Lakshmi Bhavani w/o Veera Venkata Satyanarayana Murty @Raja, aged 28 years, Hindu, house wife, residing at Anaparthi Village and Mandal, East Godavari District.
7. Gudapudi Nageswara Rao s/o Late Gopala Krishna Murty, aged 57 years, Hindu, residing at Mandapeta Village and Mandal, East Godavari District.

......Respondents/Defendants.

ప్రకటన

పైనెంబరు దావాలో ఎనిమిది నుండి పది ప్రపోజ్డ్ ప్రతివాదులకు ప్రోసెస్ నాలుగైదు పర్యాయములు కట్టినను నోటీసులు అందనందువలన వాదులు కోరిన ప్రకారము పేపరు ప్రకటన ఆర్డరు వేసినారు. సదరు పేపరు ప్రకటన అంశముల ప్రకారము ఓ.యస్.68/2016 గలది **తే.4-11-2023 దీన** మహారాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వాయిదా కలదు. సదరు we proposed defendants అయిన 1) Gudapudi Ramalakshmi w/o Late Nageswara Rao, aged about 60 years, Hindu, house wife, residing near Radhamgudi centre, Kapileswaram Road, Mandapeta Village & Mandal, Konaseema District, 2. Gudapudi Ramesh S/o Late Nageswara Rao, aged about 45 years, residing near Radhamgudi centre, Kapileswaram Road, Mandapeta Village & Mandal, Konaseema District and 3.Gudapudi Gopala Krishna Murty s/o Late Nageswara Rao, aged about 43 years, residing near Radhamgudi centre, Kapileswaram Road, Mandapeta Village & Mandal, Konaseema District పర్సనల్‌గా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **తే4-11-2023దీన ఉదయం గం.10-30 నిముషములు**కు రాజాం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు కావలసి యున్నది. లేనియెడల మీ పరోక్షములో దావా ప్రొసీడింగ్సు జరుపబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చీపురుపల్లి, **సి. హెచ్.వేణుగోపాలరావు**
తే.22-10-2023 ది న్యాయవాది, చీపురుపల్లి

In The Court Of The Hon'ble 6th Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 757/2020

Between:
Canara Bank (Previously Syndicate Bank, Dairy Farm Centre Branch, Kakinada, Rep. by its Senior Branch Manager. ***...Plaintiff***

AND

Vathada Ratna Kumari ***...Defendant***

TO: Vathada Ratna Kumari, W/o. Suresh, Aged 35 Yrs, Business, D.No. 62-15-21, Ranadeep Nagar, Jagannadhapuram, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.06-11-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వేగుళ్ళ వెంకట రమణ మూర్తి
అడ్వకేట్స్, గాంధీనగర్, కాకినాడ.
సెల్: 98660 33899

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో :: రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా
I.A.No. 304/2021
M.V.O.P.No. 337/2013

Between:
Smt. Banthikoti Bapanamma ***...Petitioner***

AND

Vallabhusetti Siva Kumar @ Siva and others ***...Respondents***

R-1: Vallabhusetti Siva Kumar @ Siva, S/o. Satyanarayana, Hindu, aged 20 Years, C/Kapu, Rider of Pulsar Motor Cycle Bearing No. AP 05 CB 5205, R/o. Srirampuram Road, Behind Vignan Public School, Diwancheruvu Village, Rajanagaram Mandal, E.G.Dist.

R-2: Vallapusetti Lova Raju, S/o. Thammayya, Hindu, aged Years, Owner of Pulsar Motor Cycle Bearing No. AP 05 CB 5205, Resident of D.No. 2-159, Ramalayam Street, Diwancheruvu Village, Rajanagaram Mandal, E.G.Dist.

పై నెంబరు పిటీషనులో 1వ, 2వ రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.16-11-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి, **సలాది శ్రీనివాసరావు**
21-10-2023. అడ్వకేట్, రాజమండ్రి.
సెల్: 98491 97731